క్లుప్తంగా

విద్యార్థులకు చెకుముకి పరీక్షలు

కిర్లంపూడి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. మండలంలోని 14 ప్రాథమిక, ప్రభుత్వోన్నత పాఠశాలల్లో నిర్వహించిన ప్రతిభా పరీక్షలకు 1692 మంది విద్యార్థులు హాజరైనట్టు జిల్లా జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం కన్వీనర్ ఎస్.కన్నబాబు తెలిపారు. విద్యార్థులు దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ


తునిలో సీసీ రోడ్డు, కల్వర్టు పనులకు భూమి పూజ చేస్తున్న చైర్‌పర్సన్ సుధారాణి

తుని: పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి అన్నారు. స్థానిక 10వ వార్డు రైల్ నగర్‌లో నిర్మించే సీసీ రోడ్డు, కాలువ నిర్మాణ పనులకు శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా ఆదేశాల మేరకు అన్ని వార్డుల్లోనూ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాలు, మున్సిపల్ వైస్ చైర్మన్ పామర్తి మహేష్, గాంధీసత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, పార్టీ తుని పట్టణశాఖ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ ఖ్వాజా, జెడ్‌ఆర్‌యూసీసీ సభ్యుడు బోడపాటి శ్రీను, వార్డు కౌన్సిలర్ మొల్లేటి ప్రభావతి, కమిషనర్ ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

మాజీ మంత్రి తోట నరసింహం


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి తోట నరసింహం

గండేపల్లి: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నాయకుడు తోట నరసింహం పిలుపునిచ్చారు. మండలంలోని మల్లేపల్లిలో ఆయన అనుచరులు శుక్రవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ గుల్లా ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ నాయకులు అత్తులూరి సాయిబాబు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ రామకుర్తి మూర్తి, జిల్లా వక్ఫ్‌బోర్డ్ మాజీ చైర్మన్ గఫూర్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఒబిణ్ణి సత్యనారాయణ, పార్టీ నాయకులు తోట రాంజీ, కుంచె చినబాబు, తోట అయ్యన్న పాల్గొన్నారు.

200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రత్తిపాడు: స్థానిక ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడుల్లో 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఈబీ సీఐ పి.అశోక్ శుక్రవారం తెలిపారు. మండలంలోని పెదశంకర్లపూడిలో సారా స్థావరాలపై దాడి చేసి సారా తయారీకి సిద్ధం చేసిన 200 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని గ్రామానికి చెందిన నేర్ల రాంబాబుపై పరారీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం రాచపల్లిలో పరివర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఈబీ ఎస్సై బి.శ్రీనివాసరావు సిబ్బంది కృష్ణార్జున, వెంకన్న దొర, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

లోవకు రూ.27.98 లక్షల ఆదాయం

తుని రూరల్: తలుపులమ్మ అమ్మవారి లోవ దేవస్థానానికి హుండీల ద్వారా రూ.27.98 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ పెన్మెత్స విశ్వనాథరాజు తెలిపారు. వేలంగి, కాకినాడ గ్రూప్ టెంపుల్స్ అధికారులు మురళి వీరభద్రరావు, వి.సత్యనారాయణ, లోవ చైర్మన్ గొర్లి అచ్చియ్యనాయుడు పర్యవేక్షణలో శుక్రవారం హుండీలను తెరిచి నగదు లెక్కించారు. 57 రోజులకు గాను నాణేల ద్వారా రూ.98,142, నోట్లు రూ.27,00,550 వెరసి మొత్తం రూ.27,98,692 ఆదాయం సమకూరినట్టు ఈఓ విశ్వనాథరాజు వివరించారు. లెక్కింపులో బ్యాంకు అధికారులు, దేవస్థానం సిబ్బంది, ధర్మకర్తలు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.


చింతలూరులో అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


పి.మల్లాపురంలో మా నమ్మకం నువ్వే జగనన్న ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న నాయకులు


అటికెవానిపాలెంలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు


యర్రవరంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


మల్లిసాలలో ప్రజలకు పథకాలు వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవండి

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- పలు గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..కార్యక్రమం


తాళ్లూరులో మా నమ్మకం నువ్వే జగనన్న ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు


తుని మున్సిపల్ కాలనీలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించిన నాయకులు

గండేపల్లి: ప్రతి కుటుంబానికి పథకాలు అందిస్తున్న సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కోరారు. మండలంలోని తాళ్లూరులో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలపించాలన్నారు. తొలుత వైఎస్సార్ సీపీ పతాకాన్ని, ప్రభుత్వ పథకాల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఒబిన్ని వీరబాబు, వైస్ ఎంపీపీ కుంచె రాజా, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్లూరి మధు, ఎంపీటీసీ చెల్లూరి రాంబాబు, బొర్రంపాలెం సర్పంచ్ పోకల సుబ్బు, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల ఆంజనేయులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

జగ్గంపేట: రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం అన్నారు. మండలంలోని మల్లిసాలలో శుక్రవారం ఎంపీపీ అత్తులూరి నాగబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం వద్ద గ్రామంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలిపే డిస్ ప్లే బోర్డును ప్రదర్శించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఎంపీడీఓ వసంతకుమార్, ఈఓపీఆర్డీ కొండలరావు, సచివాలయాల మండల కన్వీనర్ బండారు రాజా, అత్తులూరి శ్రీను పాల్గొన్నారు.

సంక్షేమ సారథి మళ్లీ సీఎం కావాలి

రౌతులపూడి: ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని నవరత్నాలను అమలు చేసిన సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రత్తిపాడు ఏఎంసీ చైర్‌పర్సన్ జిగిరెడ్డి రమణమ్మ అన్నారు. ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలోని పల్లపు చామవరంలో శుక్రవారం 'రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలో పర్యటించి గడిచిన నాలుగున్నరేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. పలు అభివృద్ధి పనులకు సంబంధించి స్థానిక సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన మా నమ్మకం నువ్వే జగనన్న ఫ్లెక్సీని ఆవిష్కరించారు. అనంతరం ప్రధాన రహదారిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జిగిరెడ్డి శ్రీను, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు సీహెచ్‌వీవీ సత్యనారాయణ, ప్రత్తిపాడు ఏఎంసీ డైరెక్టర్ జి.దివాణం పాల్గొన్నారు.

ఏలేశ్వరం: మండలంలోని యర్రవరంలో శుక్రవారం వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు అడపా పార్థసారథి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే...(వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ నీరుకొండ రామకుమారి, సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు, నీరుకొండ సత్యనారాయణ, దాసరి రమేష్, చిక్కాల లక్ష్మణరావు తదితరులు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వ పథకాల రూపంలో ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఏలేశ్వరంలో 18వ వార్డులో పార్టీ పట్టణ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అలమండ చలమయ్య, తొండారపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు రూరల్: సంక్షేమ పాలన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి అన్నారు. మండలంలోని చింతలూరులో శుక్రవారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును, గ్రామంలోని ప్రధాన కూడలిలో వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆ పార్టీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో గడపగడపకూ వెళ్లి గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వ పథకాల రూపంలో చేకూరిన లబ్ధిని వివరించారు. వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను, ఎంపీటీసీ మాకారపు షర్మిల, వైఎస్సార్ సీపీ నాయకులు బెహరా దొరబాబు, నడిగట్ల త్రిమూర్తులు, రొంగల నాగేశ్వరరావు, బొడ్డు సతీష్, కాకి రాంబాబు, శేనాపతి రాజు, బుర్రా సత్తిబాబు, గొనగాల అప్పలరాజు పాల్గొన్నారు.

జగన్‌కే మళ్లీ పట్టం కడదాం

శంఖవరం: సంక్షేమ పథకాలను తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ ముఖ్యమంత్రిగా గెలుపించుకుందామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నరాల శ్రీను అన్నారు. మండలంలోని పి.మల్లాపురంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పర్యటించి ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించారు. జెడ్పీటీసీ తరుం రాజేశ్వరి, సర్పంచ్ గుండు నాగదేవి, గౌరంపేట సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు, ఎంపీటీసీ నారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు పి.నాగేశ్వరరావు, పాకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడి: బాలరాజుకాలనీలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ బొద్దేటి గణపతి, కన్వీనర్ శివనాగు, లంక మూర్తి, యల్లపు నానాజీ, దాడి పెదబుజ్జి, సరిసే రాంబాబు, యల్లపు లోవరాజు పాల్గొన్నారు.

తొండంగి: రాష్ట్రంలో సుభిక్షమైన పాలన కొనసాగాలంటే రాష్ట్రానికి మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని వైస్ ఎంపీపీ నాగం గంగబాబు అన్నారు. మండలంలోని కోదాడ పంచాయతీ వాకదారిపేటలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు, పార్టీ నాయకులు కొయ్యా మురళి, దడాల విజయ్, పార్టీ మండల కన్వీనర్ బద్ది నూకరాజు, యూత్ కన్వీనర్ ఆరుమిల్లి ఏసుబాబు, బూర్తి నాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూర్తి కృష్ణ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ దూళ్లిపూడి అంజి పాల్గొన్నారు.

కోటనందూరు: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపీట వేస్తున్నారని ఎంపీపీ లగుడు శ్రీనివాసు అన్నారు. మండలంలోని అల్లిపూడి–2 సచివాలయ పరిధిలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చింతకాయల చినబాబు ఆధ్వర్యంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ పార్టీ నాయకులతో కలిసి సంక్షేమ పథకాల జాబితా, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంటింటా పర్యటించి జగన్ ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. సర్పంచ్ తరిపే చినతల్లి, ఉప సర్పంచ్ చింతకాయల చిట్టిబాబు, ఏఏబీ జిల్లా అధ్యక్షుడు లంక ప్రసాద్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్య శర్మ, ఈఓపీఆర్డీ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేసేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే

తుని రూరల్: రాష్ట్రంలో ప్రజలందరికీ మేలు చేసింది, చేసేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము అన్నారు. మండలంలోని అటికెవానిపాలెంలో శుక్రవారం సర్పంచ్ గుర్తుర్తి పార్వతి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ రాము, వైస్ ఎంపీపీలు చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, చిటికెల సత్యవతి, జేసీఎస్ కన్వీనర్ సకురు నాగేంద్ర నెహ్రూ, ఆత్మ చైర్మన్ చోడ్రాజు రాంబాబురాజు, పార్టీ అధ్యక్షుడు దుంగల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పోతల రమణ పాల్గొని పార్టీ జెండాను ఎగరవేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు.

ప్రగతి పథంలో పయనిస్తూ..

తుని: సీఎం జగన్ పాలనలో రాష్ట్రం ప్రగతిపథం వైపు పరుగులు తీస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి అన్నారు. స్థానిక 27, 28 వార్డులకు సంబంధించి శుక్రవారం మున్సిపల్ కాలనీలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జెండాను మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబుతో కలిసి చైర్‌పర్సన్ సుధారాణి ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి గత నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాలు, తుని పట్టణ జేసీఎస్ కన్వీనర్ పామర్తి మహేష్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దంతులూరి రూపాదేవి, గాంధీసత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, తుని పట్టణశాఖ పార్టీ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, జెడ్‌ఆర్‌యూసీసీ సభ్యుడు బోడపాటి శ్రీను పాల్గొన్నారు.

అన్నివర్గాలకూ సంక్షేమ పథకాలు

- రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా
- తొండంగిలో గడపగడపకూ మన ప్రభుత్వం


తొండంగిలో లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా

తొండంగి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్నివర్గాలకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తొండంగిలో శుక్రవారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గత నాలుగేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. గ్రామస్తులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో పేదలకు ఎంతో లబ్ధి చేకూరిందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, జెడ్పీ వైస్ చైర్మన్ మేరుగు పద్మలత, వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, ఎంపీడీఓ పసపులేటి సతీష్, తహసీల్దార్ జి.సుబ్రహ్మణ్యం, పార్టీనాయకులు గాబు రాజు, కొయ్యా మురళి, అంగుళూరి సుశీల, దడాల విజయ్, పార్టీ కన్వీనర్ బద్ది నూకరాజు, యూత్ కన్వీనర్ ఆరుమిల్లి ఏసుబాబు, సర్పంచ్ సోమాల ప్రసాద్, ఉపసర్పంచ్ కందా బాబ్జి పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

తుని: చిన్నారుల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి అన్నారు. తునిలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన భేటీ బచావో– భేటీ పడావో ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 50 మంది బాలింతలకు జాన్సన్ బేబీ కిట్స్, తల్లిదండ్రులు కోల్పోయిన ఇద్దరికి పోషణ కోసం ఆర్థిక సహాయం అందజేశారు. బాలికల సంరక్షణ కోసం ఐసీడీఎస్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గం అధ్యక్షుడు ఏలూరి బాలు, మున్సిపల్ వైస్ చైర్మన్ పామర్తి మహేష్, గాంధీసత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, తుని పట్టణశాఖ పార్టీ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ ఖ్వాజా, జెడ్ ఆర్‌యూసీసీ సభ్యుడు బోడపాటి శ్రీను, ఆసుపత్రి సూపరింటిండెంట్ స్వప్న, ఎంఈవో గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి

ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్

ప్రత్తిపాడు రూరల్: ప్రత్తిపాడులో ఈ నెల 23న నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. మండలంలోని ధర్మవరంలో ప్రత్తిపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అక్కున చేర్చుకొని, అనేక పథకాలతో సామాజిక సాధికారత సాధించిన ఏకైక సీఎం వైఎస్ జగన్ కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఏ ముఖ్యమంత్రి ఈ ఘనత సాధించలేదన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో సహా అన్ని పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సీఎం జగన్ పెద్ద పీట వేసి మహిళలకు 50 శాతం పదవులు ఇచ్చారన్నారు. చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంకుగానే వాడుకొన్నారని గుర్తు చేశారు. అడుగడుగునా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అవమానించిన చంద్రబాబును మరోసారి చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి, వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ రామిశెట్టి చినబాబు, ఎంపీటీసీ సీంద్రపు భాస్కరరావు, పార్టీ నాయకులు బెహరా దొరబాబు, గుడాల వెంకటరత్నం, రెడ్నం వెంకటేశ్వరరావు, పినిశెట్టి ప్రకాశ్, ఏడిద రెడ్డినాయుడు, శేరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి


శ్రీప్రకాష్‌లో ధన్వంతరి హోమం నిర్వహిస్తున్న నరసింహారావు, రామసీత దంపతులు

తుని: స్థానిక శ్రీప్రకాష్ ఆయుర్వేద ఆసుపత్రిలో శుక్రవారం ధన్వంతరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా శ్రీప్రకాష్ ఆయుష్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సీహెచ్‌వీకే నరసింహారావు, రామసీత దంపతులతో పండితులు ధన్వంతరి హోమం చేయించారు. ఆయుర్వేద రంగంలో విశేష సేవలు అందించిన ప్రముఖ వైద్యులు, దేశంలో ప్రముఖ అష్ట వైద్యశాలగా గుర్తింపు పొందిన కేరళలోని పూంతొట్టం ఆయుర్వేద ఆశ్రమం ఫౌండర్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పీఎంఎస్ రవీంద్రనాథ్, కోయంబత్తూరు సాయిగ్రామ్ ఆయుర్వేద ఆసుపత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పలు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేదం పరిష్కారం చూపుతుందన్నారు. ధన్వంతరి జయంతి రోజున ప్రముఖులను సత్కరించడం ఆనందంగా ఉందని నరసింహారావు అన్నారు. శ్రీప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్, సమీరా దంపతులు, వైద్యులు రమేష్‌బాబు పాల్గొన్నారు.

అమర వీరుల త్యాగాలు మరువలేం

గోకవరం: అటవీ రక్షణ శాఖలో పని చేస్తూ ప్రాణాలు కోల్పోయిన అమర వీరుల త్యాగాలు మరువలేమని ఇందుకూరుపేట రేంజ్ ఎఫ్ఆర్‌ఓ దుర్గాకుమార్ అన్నారు. గోకవరంలో శుక్రవారం అటవీ రక్షణ శాఖ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. గోకవరం రేంజ్ కార్యాలయం నుంచి ఠాణా సెంటర్ వరకూ పోలీస్ సిబ్బంది ర్యాలీ చేశారు. అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా దుర్గాకుమార్ మాట్లాడుతూ గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన ఐఎఫ్‌ఎస్ అధికారి పందెల్లపల్లి శ్రీనివాస్ జ్ఞాపకార్థం ఏటా ఇందుకూరుపేట రేంజ్‌లో నవంబర్ 10న అటవీ రక్షణశాఖ అమరవీరుల దినోత్సవం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. శ్రీనివాస్ సేవలను కొనియాడారు. అటవీ, పోలీస్ సిబ్బంది పి.రాజ్యలక్ష్మి, శేఖర్ బాబు, పి.శ్యాంకుమార్, హరీశ్వర్, పి.వీరన్నదొర, కె.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలి


కోటనందూరు సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లగుడు శ్రీనివాసు

కోటనందూరు: రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎంపీపీ లగుడు శ్రీనివాసు వ్యవసాయశాఖ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏఓ చంద్రశేఖర్ అధ్యక్షతన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గతేడాది ఇబ్బందులు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణలో ఆరోపణలకు తావు ఉండకూడదన్నారు. ఏఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ సాధారణ రకం ధాన్యం క్వింటాల్‌కు రూ. 2183, గ్రేడ్ ఏ రకానికి రూ.2,203 చొప్పున కనీస మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రైతులు ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల్లోనే అమ్మాలనే నిబంధన లేదని, కనీస గిట్టుబాటు ధర దక్కితే ఎక్కడైనా అమ్ముకోవచ్చన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరించేందుకు టెక్నికల్ అసిస్టెంట్లను, వివరాలు అప్‌లోడ్ చేసేందుకు ఆపరేటర్లను నియమించామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం సేకరించేందుకు చర్యలు చేపట్టామని ఏఓ చంద్రశేఖర్ వివరించారు. కార్యక్రమంలో ఏఏబీ మండలాధ్యక్షుడు సుర్ల రాజు, ఏఈఓ కేవీ శివకుమారి పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు


ప్రకాష్ సదన్ సత్రం వద్ద దేవస్థానం అధికారులకు సూచనలిస్తున్న ఈఓ చంద్రశేఖర్ అజాద్

అన్నవరం: రత్నగిరిపై ఈ నెల 14వ తేదీ నుంచి కార్తిక మాసోత్సవాలు ప్రారంభం కానున్నాయి. కాగా కార్తిక మాసంలో సత్యదేవుని ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నవరం దేవస్థానం ఈఓ ఎస్ఎస్ చంద్రశేఖర్ అజాద్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఆయన రత్నగిరి అసిస్టెంట్ కమిషనర్ రమేష్ బాబు, ఏఈఓలు, ఇతర అధికారులతో కలసి దేవస్థానంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. కార్తికమాసంలో భక్తులను స్వామివారి దర్శనానికి ఏ మార్గం ద్వారా అనుమతించాలి, దర్శనం అనంతరం ఏ మార్గం ద్వారా వెలుపలకు పంపించాలి అనే దానిపై చర్చించారు. వ్రతాలు ఆచరించే భక్తులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్వామివారి నిత్యకల్యాణం, రూ.1,500, రూ.2 వేల వ్రతాలాచరించే భక్తులు, కేశఖండన, భక్తుల వాహనాల పార్కింగ్ వంటి వాటిపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కాగా నాలుగు నెలల క్రితం అన్నవరం దేవస్థానం నుంచి ఇతర దేవస్థానాలకు బదిలీ అయిన సిబ్బందిని కార్తికమాసం సందర్భంగా తిరిగి అన్నవరం దేవస్థానానికి డిప్యూటేషన్‌పై పంపించాలని దేవాదాయశాఖ కమిషనర్‌కు ఈఓ లేఖ రాశారు.

వైభవంగా గార్మ్ షరీఫ్ వేడుకలు

తుని: హజరత్ మహబూబా సుభాని 32వ గార్మ్ షరీఫ్ (సందల్) వేడకలను పట్టణంలోని కొరి కొండ వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముస్లిం వీధిలోని మహబూబా సుభాని దర్గ వద్ద సామూహిక ఖురాన్ ఖానీ, ఫాతెహా, సర్కార్ బాపట ఆవిష్కరించారు. తొలుత పట్టణంలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. దర్గా కమిటీ, ఎంసీసీ యూత్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు పాల్గొన్నారు.

వనదుర్గ అమ్మవారికి చండీ హోమం

అన్నవరం: రత్నగిరిపై వనదుర్గ అమ్మవారికి శుక్రవారం చండీ హోమం నిర్వహించారు. ఆలయ పండితులు ఉదయం 9 గంటలకు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హోమం ప్రారంభించారు. 11 గంటలకు హోమగుండంలో హోమద్రవ్యాలు సమర్పించి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

అమ్మవార్లకు లక్ష కుంకుమార్చన

సత్యదేవుని దేవేరి అనంతలక్ష్మి సత్యవతీదేవి అమ్మవారికి ఆలయ ప్రధానార్చకుడు ఇంద్రగంటి నర్సింహమూర్తి ఆధ్వర్యంలోనూ, కొండ దిగువన కనకదుర్గ అమ్మవారికి కంచిభట్ల సాయిరామ్ ఆధ్వర్యంలోనూ రుత్విక్కులు లక్ష కుంకుమార్చనలు నిర్వహించారు.

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

గండేపల్లి: మండలంలోని సూరంపాలెం ఆదిత్య కళాశాల ప్రాంగణంలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం వివిధ టీమ్‌లు నువ్వానేనా అన్నట్టు తలపడ్డాయి. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాల్లోని 113 యూనివర్సిటీలకు చెందిన సుమారు 1200 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నట్టు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ ఎస్.సతీష్ రెడ్డి తెలిపారు.